www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 30 ఆగస్టు 2025

5

తూర్పుగోదావరి



నేడు 'రాజమహేంద్రి'లో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద రాజమహేంద్రి డిగ్రీ, పీజీ కాలేజీలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి విజిపి.మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 10 ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని, వీటిలోని వివిధ ఉద్యోగాల్లో పని చేయడానికి 10వ తరగతి, ఐటిఐ, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన 19 నుంచి 35 ఏళ్ల లోపు వయసు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రెజ్యూమ్, ఆధార్ కార్డు, సంబంధిత విద్యా అనుభవ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో హాజరవ్వాలని సూచించారు.

ఫెర్టిలిటీ దందాపై కొరడా

- జిల్లాలో విస్తృతంగా తనిఖీలు
- అనధికారిక హాస్పిటల్ సీజ్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

తల్లి కావాలన్న కలను సాకారం చేసుకునేందుకు పిల్లలు లేని దంపతులకు వరంగా మారాల్సిన సంతాన సాఫల్య కేంద్రాలు ప్రభుత్వ అనుమతి పొందకుండానే నిర్వహణ సాగిస్తున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాలలో గతంలో పరిమితమైన ఫెర్టిలిటీ సెంటర్లు జిల్లాలోనూ వెలుస్తున్నాయి. వీటి నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో 13 ఆస్పత్రులకు మాత్రమే ఫెర్టిలిటీ అనుమతులు ఉన్నాయి. ఈ ఆస్పత్రులలో ఐవిఎఫ్ (ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్) మరో ఆస్పత్రి ఐయుఐ (ఇంట్రా యూటిరైన్ ఇన్‌సెమినేషన్) విధానంలో చికిత్స అందిస్తున్నారు. ఇవి కాక 10కి పైగా గైనకాలజిస్టుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రసూతి ఆస్పత్రుల ముందు సంతాన సాఫల్య కేంద్రం బోర్డులు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు. ఆయా ఆస్పత్రులు ఎలాంటి అనుమతి తీసుకోకపోవడం, కనీసం దరఖాస్తు కూడా చేయకుండానే ఆస్పత్రుల ముందు బోర్డులు ఏర్పాటు చేసి ఆస్పత్రి లోపల నోటీసు బోర్డులో మాత్రం ఐవిఎఫ్ సేవలు అందుబాటులో లేవని చిన్నపాటి అక్షరాలతో పెడుతున్నారు. తాజాగా ఒక బాధితురాలి ఫిర్యాదుతో యుఎస్ ఫెర్టిలిటీ సెంటర్‌ను వైద్య ఆరోగ్య శాఖ బృందం సీజ్ చేసింది. అత్యధిక ఆస్పత్రులు సంతాన సాఫల్య కేంద్రం బోర్డులు చూసి పిల్లలు లేని దంపతులు ఎంతో ఆశతో ఆస్పత్రులకు వెళ్తే వారికి ప్రసూతి ఆస్పత్రులలో అందించే చికిత్స మాత్రమే అందిస్తున్నారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో వెలిసిన ఫెర్టిలిటీ ఆస్పత్రులకు జిల్లాలోని పిల్లలు లేని దంపతులు వెళ్లేందుకు కొన్ని ఆస్పత్రులు సంతాన సాఫల్య కేంద్రాల బోర్డులను ఏర్పాటు చేసుకుని ఆసుపత్రికి వచ్చిన దంపతులను ఆ యా నగరాల్లోని ఆస్పత్రులకు పంపిస్తున్నట్లు సమాచారం. ప్రతి నెలలో ఒక రోజు ఉచిత కన్సల్టెన్సీలు పేరిట నగరాలకు చెందిన ఫెర్టిలిటీ కేంద్రాల ఆధ్వర్యంలో శిబిరాలను సంతాన సాఫల్య కేంద్రాల పేరిట బోర్డులను ఏర్పాటు చేసే ప్రసూతి ఆసుపత్రులలో నిర్వహించి ఆయా దంపతుల వివరాలు సేకరిస్తున్నారు. వారికి మొదట వారి ఆసుపత్రులలోనే చికిత్స అందించడం ఆ తర్వాత పిల్లలు కావాలంటే ఇతర ముఖ్య నగరాల్లోని ఆసుపత్రులకు పంపిస్తున్నారు. వీరికి జిల్లాలోని ఆర్ఎంపి, పిఎంపిలు సైతం సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు గైనకాలజిస్టులు ఎలాంటి ఫెర్టిలిటీ నిర్వహణ అనుమతులు తీసుకోకుండానే సంతాన సాఫల్య కేంద్రాలుగా చికిత్స అందిస్తున్నారు. ఐవిఎఫ్ సికింద్రాబాద్‌లోని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో మోసంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో కలవరం మొదలైంది. అన్ని ఫెర్టిలిటీ సెంటర్లతో పాటు అనుమతులు తీసుకోకుండా నిర్వహిస్తున్న ఆస్పత్రులలో తనిఖీలకు ప్రభుత్వాలు ఆదేశించాయి. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం జిల్లాకేంద్రమైన రాజమహేంద్రవరంలో తనిఖీలు పూర్తి చేసింది. జిల్లాలోని మిలిగిన ఆసుపత్రులను పరిశీలించనుంది. పిల్లలు లేని దంపతుల ఆశను ఆసరాగా చేసుకుని పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా ఫెర్టిలిటీ కేంద్రాలపై తనిఖీ బృందాలు జల్లెడపడుతున్నాయి.

అనధికార హాస్పిటల్‌ను సీజ్ చేసిన అధికారులు (ఫైల్ ఫోటో)

అనధికార సెంటర్లపై చర్యలు తీసుకుంటాం

జిల్లాలో అనుమతులు లేకుండా ఎలాంటి ఆసుపత్రిని నిర్వహించినా శాఖాపరంగా చర్యలు తీసుకుంటాం. సంతాన సాఫల్య కేంద్రాలుగా నిర్వహించుకునేందుకు పూర్తి స్థాయి అనుమతులు తీసుకున్న తర్వాతనే ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించాలి. అనుమతులు తీసుకోకుండా బోర్డులు ఏర్పాటు చేసినా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బృందాన్ని ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టి తగిన చర్యలు తీసుకుంటాం.

- కె.వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య అధికారి.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాక

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ శుక్రవారం రాత్రి ఆర్ అండ్ బి అతిథి గృహంలో బస చేశారు. ఆమెను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి డి.నరసింహ కిషోర్ మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా సంక్షేమం, రక్షణ, హక్కుల పరిరక్షణ, జిల్లా స్థాయిలో సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, అందుబాటులో ఉన్న వనరులు, భవిష్యత్ కార్యాచరణ వంటి పలు అంశాలపై చర్చించారు. మహిళా కమిషన్ సూచనలు, మార్గదర్శకాలను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పని చేస్తోందని కలెక్టర్, ఎస్‌పి తెలిపారు.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన కలెక్టర్ పి.ప్రశాంతి

బ్యారేజీ నుంచి వరద నీటి విడుదల

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి నది వరద ఉధృతి కొనసాగుతోంది. తుపాను కారణంగా ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో మరోసారి ప్రవాహ ఉధృతి పెరిగింది. భద్రాచలం వద్ద శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 40 అడుగుల నీటిమట్టం నమోదయ్యింది. గురువారం మధ్యాహ్నం నుంచి అక్కడ క్రమంగా వరద ఉధృతి క్రమంగా తగ్గుముఖం పట్టింది. ధవళేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ఉధృతి యథాతథంగానే కొనసాగుతోంది. భద్రాచలం నుంచి వస్తున్న ప్రవాహాన్ని అంచనా వేసుకుని జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కాటన్ బ్యారేజ్ వద్ద గురువారం సాయంత్రం 10 అడుగుల నీటిమట్టం నమోదయ్యింది. రైల్ కమ్ రోడ్డు బ్రిడ్జి వద్ద 13.72 మీటర్ల నీటి మట్టం నమోదైంది. దీంతో అక్కడి 175 గేట్ల ద్వారా 7.52 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రానికి విడుదల చేస్తున్నారు. తూర్పు, మధ్య, పశ్చిమ కాల్వలకు 6200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ఉల్లాస్

ప్రజాశక్తి-గోపాలపురం

సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకు ఉల్లాస్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి వెంకట్రావు రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడిఒ రాజ మనోహర్ అధ్యక్షతన ఉల్లాస్ 'అక్షరాంధ్ర- అక్షరాస్యతా కార్యక్రమంపై వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు రెడ్డి మాట్లాడారు. మండలంలోని డ్వాక్రా గ్రూప్, డ్వామా గ్రూప్‌లలో ఉన్న 3,300 మంది నిరక్షరాస్యులను గుర్తించి, వారికి ప్రతి పదిమంది లెర్నర్‌లకు ఒక్కొక్క వాలంటీర్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మండలంలో 330 మంది వాలంటీర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి కెవివి.సత్యనారాయణ మాట్లాడుతూ అక్షరాస్యత కార్యక్రమంపై జిల్లా అంతటా సెప్టెంబర్ నెల నుంచి మార్చి వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ శిక్షణలో డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ లిటరసీ, ఫంక్షనల్ లిటరసీ అంశాలపై తర్ఫీదు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకర్ల రామ తులసి, ఎంఇఒ ఎ.ఉమామహేశ్వరరావు, ఎపిఎం రోజ్ మాణిక్యం, క్లస్టర్ కో ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

నన్నయలో పొలిటికల్ సైన్స్‌ను కొనసాగించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మెయిన్ క్యాంపస్‌లో ఎంఎ పొలిటికల్ సైన్స్ గ్రూపును యథావిధిగా కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వి.రాంబాబు కో-కన్వీనర్ డి. అశోక్ కుమార్ ప్రకటన విడుదల చేశారు. నన్నయ విశ్వవిద్యాలయం రాజమండ్రి మెయిన్ క్యాంపస్‌లో పొలిటికల్ సైన్స్ గ్రూపును నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. పొలిటికల్ సైన్స్ గ్రూపులో వచ్చిన కొన్ని వివాదాలను సమస్యలను సాకుగా చూపిస్తూ ఈ విద్యా సంవత్సరం నుంచి పొలిటికల్ సైన్స్ గ్రూప్‌లో అడ్మిషన్స్ నిలిపివేయాలని ఆలోచిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా ఈ గ్రూపులో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులతో పాటు భవిష్యత్తులో చదవాలనుకునేవారు తీవ్ర ఇబ్బంది పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాల్సిన యాజమాన్యం ఉన్న గ్రూపులు లేకుండా చేయటం ఎంతవరకూ సరైనదని ప్రశ్నించారు.

మూడు నెలలు జర్నలిస్ట్ అక్రిడేషన్ల పొడిగింపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే 'ఎపి స్టేట్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్-2025'ను జారీ చేసింది. మీడియా అక్రిడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతున్నందున, దానిని పూర్తి చేయడానికి తగిన సమయం అవసరమవుతున్న నేపథ్యంలో, జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటును మూడు నెలలపాటు పొడిగించనున్నట్టు జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కె.లక్ష్మీనారాయణ తెలిపారు. జర్నలిస్టులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించేందుకు ప్రత్యేక వెబ్ అప్లికేషన్ అభివృద్ధి దశలో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో, తూర్పు గోదావరి జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటును 1.09.2025 నుంచి 30.11.2025 వరకూ లేదా కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే వరకు కొనసాగించేలా ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.

క్రీడాకారులకు ఘన సత్కారం

ప్రజాశక్తి- నిడదవోలు

నిడదవోలు మినీ స్టేడియం సాధన కమిటీ ఆధ్వర్యంలో హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్టేడియం సాధన పోరాట కమిటీ కన్వీనర్ జువ్వల రాంబాబు మాట్లాడుతూ త్వరలో మంత్రి కందుల దుర్గేష్ కృషితో అన్ని హంగులతో స్టేడియం రాబోతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటీవల డిఎస్‌సిలో అయిన బొచ్చా కృష్ణ, దండుబోయిన దుర్గా ప్రవీణ్, పెంటా వీరయ్య, పెంటగంటి ప్రవీణ్, గాలి రాఘవయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పేరూరి సాయిబాబా, వంగా నాగేశ్వర రావు, డి.సూర్యచంద్రరావు, కుందుల ప్రభాకరం, నానీ, బి.నాగేశ్వరరావు నయీమ్, టి.నానీ, బాబ్జి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి దేవాన్స్ ఘాట్‌లోనే అనుమతి

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి మునికూడలిలో దేవాన్స్ ఘాట్ వద్ద మాత్రమే అనుమతి ఉన్నట్టు తహశీల్దార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక మండపాల నిర్వాహకులు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిమజ్జనం పూర్తి చేయడానికి పోలీసులు, అధికారులతో సహకరించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా నిమజ్జనం చేసుకోవాలని సూచించారు.

కార్టూ'నిజం'



వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఇంటెన్సిఫైడ్ టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వడ్లూరులో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్లను పంపిణీ చేసినట్లు సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్వైజర్ జి.ఆశాజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఉషాదేవి మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్సతో పాటు, పోషకాహారం తీసుకోవాలన్నారు. వ్యాధిగ్రస్తులు కుటుంబ సభ్యులతో మెలిగినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వడ్లూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో 20 మందికి కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకున్న శ్రీ సర్వారాయ సుగర్ లిమిటెడ్ ప్రతినిధి హెచ్ఆర్ శ్రీధర్‌ను ఆశాజ్యోతి తదితరులు అభినందించారు. ఆశాజ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. టిబి సోకిన వారికి చికిత్స కాలం 6 నెలలు పాటు క్రమం తప్పక మందులు వాడాలని సూచించారు. ప్రభుత్వం పోషకాహారం నిమిత్తం వ్యాధిగ్రస్తులకు మందులు వాడుతున్నంత కాలం, ప్రతి నెలా రూ.వెయ్యి చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాకు జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్మెత్స వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు వేములమంద సీతారామరాజు, ఎంపిహెచ్ఎస్ఎ శ్రీరామ్మూర్తి, ఎంపిహెచ్ఎ యు.రాము, ఎంఎల్‌హెచ్‌పి కె.వెంకటలక్ష్మి, ఎఎన్ఎం డి.సూర్య కుమారి పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు, వైద్య సిబ్బంది

అసంపూర్తిగా ముగిసిన సత్రం విచారణ

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాళ్లపూడిలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సత్రం విషయంపై పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో దీనిపై శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో విచారణ అసంపూర్తిగా ముగిసింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో తహశీల్దారు లక్ష్మీ లావణ్య, ఎంపిడిఒ వేణుగోపాల్ రెడ్డి, ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి వీరన్న తాళ్లపూడి పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామానికి చెందిన కూచిభట్ల ప్రసాద్ కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం కల్లూరి రామభద్ర చైన్లు అనే దాత సుమారు వందేళ్ల క్రితం సత్రానికి సంబంధించిన స్థలాన్ని కంకిపాటి శరభయ్యకు అప్పగించారని, దీనిని బాటసారుల సత్రంగా నిర్వహించాలని ఆనాడు దాత కోరారని తెలిపారు. నేడు ఆ స్థలాన్ని సత్రాన్ని నిర్వాహకులు సొంత ఆస్తిగా చెప్పుకుని నిర్వహిస్తూ దాతల ఆలోచనలకు, ఆశయాలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉచిత రీతిన దాత పేరుతో సత్రం నడపాలని లేకుంటే గ్రామస్తులపరం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై తాళ్లపూడి పంచాయతీలో జరిగిన సమావేశంలో సత్రం నిర్వాహకులు కంకిపాటి బాబూరావు మాట్లాడుతూ సత్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సమావేశం వాదోపవాదాలతో గందరగోళంగా ముగిసింది. తహశీల్దారు లక్ష్మీ లావణ్య మాట్లాడుతూ గ్రామస్తులందరూ కమిటీగా ఏర్పడి ఈ సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-తాళ్లపూడి

గణపతి నవరాత్రుల సందర్భంగా గోదావరి నది పరీవాహక ప్రాంతంలో నిమజ్జనాల సమయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల కార్యదర్శులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దారు లక్ష్మీ లావణ్య సూచించారు. నిమజ్జనాల విషయమై తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, విఆర్ఒ, గ్రామస్థాయి సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు లక్ష్మీ లావణ్య, ఎంపిడిఒ వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఐ టి.రామకృష్ణ మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో వేసిన మండపాలు, పందిళ్లు, నిమజ్జనాలు విషయంలో ఆ కమిటీలకు ఏ విధమైన సూచనలు చేయాలో ఈ సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టెంబర్ 13న జాతీయ మెగా లోకదాలత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మి వివిధ బ్యాంకింగ్ సంస్థల ప్రతినిధులు, విద్యుత్, మరియు టెలిఫోన్ సంస్థల ప్రతినిధులతో శుక్రవారం సమావేశమయ్యారు. సెప్టెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక మొత్తంలో బాధితులకు తగు పరిహారం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ మేరకు పెండింగ్‌లో ఉన్న ఆయా సంస్థల సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులను గుర్తించి ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు. రాజీ పడదగిన అన్ని ఇతర కేసులనూ గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా చర్యల తీసుకోవాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -నిడదవోలు

నిడదవోలు ఆర్‌టిసి డిపోలో పలు రకాల సమస్యలను పరిష్కరించాలని ఆర్‌టిసి డిపో అభివృద్ధి సాధన కమిటీ కన్వీనర్ జువ్వల రాంబాబు, టిడిపి నాయకులు షేక్ కరీం కోరారు. ఆర్‌టిసి డిపో మేనేజర్ టి.ధనుంజయను శుక్రవారం వారు కలిసి సమస్యలను వివరించారు. తక్షణమే తణుకు పట్టణానికి బస్ సర్వీస్ వేయాలని వారు కోరగా డిఎం అంగీకరించారు. హైదరాబాద్‌కు కొత్త బస్ వెయ్యాలని వయా పంగిడి మీదుగా జంగారెడ్డిగూడెం సర్వీస్ వెయ్యాలని, అమలాపురం విశాఖపట్నం రద్దు చేసిన సర్వీసులు పునరుద్ధరించాలని, పోలవరానికి సర్వీసులు పెంచాలని కోరారు.

కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు, వైద్య సిబ్బంది

హైస్కూల్లో అకడమిక్ తనిఖీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

హుకుంపేట జెడ్‌పి హైస్కూల్లో శుక్రవారం అకడమిక్ తనిఖీల్లో భాగంగా జెడ్‌పిహెచ్ఎస్ హెచ్ఎం అనిత ఆధ్వర్యంలో 8 మంది టీము సభ్యులు అన్ని సబ్జెక్టులనూ తనిఖీ చేశారు. ఎఫ్ఎ వన్ పరీక్షలో మార్క్ లిస్టు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిజిస్టర్‌లో నమోదు చేశారా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థుల ఎసైన్‌మెంట్ బుక్కులను, టీచర్స్ హ్యాండ్ బుక్స్‌ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పథకం రికార్డులను తనిఖీ చేశారు. వంటలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎం బిఎన్‌విఎస్.మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాగల్లులో పద్యాలు ఆలపిస్తున్న విద్యార్థినులు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి-తాళ్లపూడి, చాగల్లు

తాళ్లపూడిలోని శ్రీవిజేత హైస్కూల్లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. హెచ్ఎం డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్ తాను చదువుకున్న తాళ్లపూడిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు చామర్తి విశ్వనాథ రావును గిడుగు సాహితీ పురస్కారంతో సత్కరించి ఘనంగా సన్మానించారు. గోకవరపు మాణిక్యం, కడలి కిరణ్ కుమార్ విద్యార్థులు ఆనాటి గురువులను ఘనంగా సత్కరించారు. చాగల్లు మండలం శ్రీరాజరాజేశ్వరి విద్యాలయలో మాతభాష దినోత్సవం సందర్భంగా గుమ్మా సాంబశివ రావు రచించిన 'లలిత సుగుణ జాల తెలుగు బాల' అనే శతకం వంద పద్యాలను వంద మంది విద్యార్థులచే ఆలాపన చేయించారు. కరస్పాండెంట్ వల్లిపల్లి వెంకట రామారావు, తెలుగు ఉపాధ్యాయురాలు గంగారత్నం, పాఠశాల హెచ్ఎం కరీం పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యాన ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-చాగల్లు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి రామకృష్ణ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో చాగల్లు కాకతీయ కళ్యాణ మండపంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. టిడిపి నాయకులు కరుటూరి సతీష్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 152 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 28 మందికి కంటి అద్దాలు అవసరమని 21 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించి ఉచితంగా చేయడానికి ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వల్లిపల్లి వెంకటరామారావు జోన్ ఛైర్మన్ కోడి నాగేశ్వరరావు, పాస్ట్ రీజియన్ ఛైర్మన్ పిచ్చికల వెంకట సత్యనారాయణ, కోశాధికారి కోట నాగేశ్వరరావు, సభ్యులు ఆళ్ల సత్తిబాబు, కోడూరు ప్రసాద్, తాళ్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల తనిఖీ

ప్రజాశక్తి-చాగల్లు

నెలటూరులో శానిటేషన్ నిర్వహణను శుక్రవారం డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.శ్రావణ్ కుమార్ తనిఖీ చేశారు. గ్రామంలోని బిసి కాలనీ, కొత్త కాలనీ, మెయిన్ రోడ్డులోని 25 కుటుంబాలతో ఆయన మాట్లాడారు. పంచాయతీ నుంచి చెత్త సేకరణకు వాహనం వస్తుందా లేదా అని ప్రశ్నించారు. తడి చెత్త, పొడి చెత్త వేరుగా ఇవ్వాలని సూచించారు. అనంతరం పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎంఇపి.నెహ్రూ, పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హాస్టల్‌లో ఎసిఎం స్ప్రే చేయిస్తున్న సిబ్బంది

వ్యాధుల నివారణకు జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి-కడియం

వర్షాకాలంలో సహజంగా వచ్చే వ్యాధుల నివారణకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కడియం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎం.మాణిజ్యోత్స్న పిలుపునిచ్చారు. నీరు నిల్వ ఉండడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వల్ల నిల్వ ఉన్న నీటిలో దోమలు ఎక్కువగా గుడ్లు పెట్టడం ద్వారా దోమలవ్యాప్తి పెరుగుతుందన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే, ఫ్రైడే కార్యక్రమం, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారని, బాలుర, బాలికల వసతి గృహాలలో ఎసిఎం స్ప్రేయింగ్, గ్రామంలో ఎబేట్ స్ప్రేయింగ్ చేయిస్తున్నట్టు తెలిపారు. ఫిషరీష్ సిబ్బంది సహకారంతో నిల్వ నీరు ఉండే చెరువుల్లో గంబూషియా చేపలు వేస్తున్నట్టు తెలిపారు.

హైస్కూల్‌కు రూ.1.37 లక్షల విరాళం

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని ఊనగట్ల జెడ్‌పి హైస్కూల్‌కు దాతలు రూ.లక్షా 37 వేల సాయం అందించారు. బాలికలకు సైకిల్ షెడ్, అరుగులు కట్టించారు. దాత ఉప్పలపాటి నాగమణి, పూర్వ విద్యార్థి సరిదే సత్య భాస్కరరావు, పీడీ కాట కోటేశ్వరంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ నందిగం శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు బోలిన నాగేంద్ర, బొల్లిన సత్యనారాయణ, బొల్లిన గాయత్రి, వేములపల్లి శేషారత్నం, పాఠశాల హెచ్ఎం ఎన్‌వి.రమణ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని తిరుమలాయపాలెం జెడ్‌పి పాఠశాలలో శుక్రవారం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ తీరన్ పర్యవేక్షణలో 134 మంది విద్యార్థులుకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 14 మంది విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్టు నిర్ధారించారు. వారికి కళ్లజోళ్లు చేశారు. నేత్రదానం పక్షోత్సవాల సందర్భంగా కంటి వైద్యులు ఆనందరావు, ఎంఎల్‌హెచ్‌పి శిల్ప విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో నేత్రదానం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వీర్రాజు, ఎఎన్ఎంలు సుబ్బలక్ష్మి, పుష్పలత, ఆశా వర్కర్లు లక్ష్మీ, కుమారి, దాయవతి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గల్లంతైన వృద్ధుని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గోదావరిలో గల్లంతైన కేదార్లంక పంచాయతీ శివారు వీధి వారిలంకకు చెందిన పల్లి చిట్టియ్య (65) మృతదేహం శుక్రవారం లభ్యమైంది. తాతపూడి లంకకి వెళ్లి తిరిగి రాకపోవడంతో గోదావరిలో పడి గల్లంతై ఉండవచ్చని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందంతో, రెవెన్యూ, పోలీసులు గురువారం గాలింపు చర్యలు చేపట్టిన విషయం విధితమే. దీంతో చిట్టియ్య మృతదేహాన్ని తొగరపు పాయ నదిలో గుర్తించి వెలికితీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కొత్తపేట ఏరియా ఆసు పత్రికి తరలించినట్లు, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అంగర ఎస్ఐ హరీష్ కుమార్, తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండల పరిధిలోని తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన సైదు సాయి (26) శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. సాయి గ్రామ శివారులోని వేప చెట్టుకు ఉరేసుకున్నట్టు తెలిపారు. సాయికి ఆరేళ్ల క్రితం వివాహం అయ్యిందని, భార్య మృతి చెందడం, కుటుంబ కలహాలతో మానసికంగా బాధ పడుతున్నట్టు తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

గడ్డి మందు తాగిన యువకుని మృతి

ప్రజాశక్తి - కరప

కరప గ్రామానికి చెందిన పేపకాయల నారాయణమూర్తి కుమారుడు పేపకాయల వాసు(29) గురువారం గడ్డి మందు తాగాడు. దీంతో అతనని కుటుంబ కుటుంభ సభ్యులు కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఈ మృతికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పేపకాయల నారాయణమూర్తి కుమారుడు వాసు కాకినాడలో ఒక జ్యువలరీ షాపులో గత రెండేళ్లుగా సేల్స్‌మ్యాన్‌గా పని చేస్తున్నాడు. తనతో పాటు పని చేస్తున్న ఒక అమ్మాయిని ఏడాది కాలంగా ప్రేమిస్తున్నాడు. ఈనెల 27వ తేదీ రాత్రి ఈత రామకృష్ణ అనే వ్యక్తి వాసుకు ఫోన్ చేసి ప్రేమించిన అమ్మాయిని మర్చిపోమని హెచ్చరించాడు. లేకపోతే అంతుచూస్తానని బెదిరించాడు. దీంతో వాసు 28వ తేదీ ఉదయం గడ్డి మందును తాగేసాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఆ యువకుడిని కుటుంబ సభ్యులు వెంటనే కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ అదేరోజు అర్ధరాత్రి ఆరోగ్యం విషమించి మృతి చెందాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దాడి కేసులో నిందితునికి ఏడాది జైలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వ్యక్తిపై దాడి కేసులో నిందితునికి రామచంద్రపురం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏడాది జైలు శిక్ష విధించారు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాలు ఇవి..కె.గంగవరం మండలంలోని కుడుపూరు గ్రామంలో ఎదురెదురు ఇళ్లలో నివసిస్తున్న పోలిశెట్టి వెంకట రమణ, కనకాల వీరబాబు గత సంవత్సరం జూన్ 4న గొడవపడ్డారు. పోలిశెట్టి వెంకటరమణ తన కుమారుడు మనోహర్ బైక్ విషయమై కనకాల వీరబాబు వద్దకు వెళ్లి నిలదీయడంతో అక్కడ ఇరువురికి గొడవ జరిగింది. దీంతోకనకాల వీరబాబు పోలిశెట్టి వెంకటరమణపై కర్రతో దాడి చేసి గాయపరచాడు. ఈఘటనలో వెంకట రమణకు గాయాలయ్యాయి. దీనిపై వెంకటరమణ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ జానీ బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయగా శుక్రవారం కేసును విచారించిన రామచంద్రపురం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.శారద ఈ కేసులో నిందితుడు వీరబాబుకు ఒక ఏడాది జైలు శిక్ష రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఎపిపి రామ తులసి కేసు వాదించారు.

శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - మండపేట

ప్రస్తుత ఆధునిక కాలంలో విద్యార్థి దశ నుండే శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సైంటిఫిక్ మోటివేషన్ ఇన్స్ట్రక్టర్ సంకురాత్రి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలం ఏడిద జడ్‌పిఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు చింత జయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక విజ్ఞాన అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ ఉపయోగాలు ఎన్నో ఉన్నాయన్నారు. తాను కూడా చిన్నతనం నుంచి ఏడిద గ్రామంలో చదువుకున్నానని కాబట్టి ఇక్కడ విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కలిగించడానికి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సైన్స్ లో పలు నమూనాలపై ప్రయోగాలను చేయించారు. హెచ్ఎం చింతా జయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయజ్ఞానం పెరగాలంటే పాఠశాల స్థాయిలోనే అధిక శాతం వారితో ప్రయోగాలు తప్పనిసరి అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేశవరం పంచాయతీకి స్థలం అందజేత

ప్రజాశక్తి - మండపేట

మండపేట మండలం కేశవరానికి చెందిన జనసేన నాయకులు కి.శె ఉండమట్ల రామారావు ఇచ్చిన మాట కోసం కుటుంబ సభ్యులు పంచాయతీకి తమ సొంత స్థలాన్ని శుక్రవారం అందజేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు సమక్షంలో రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఉండమట్ల సత్యం చెల్లాయమ్మ జ్ఞాపకార్థం కి.శె ఉండమట్ల రామారావు ప్రభుత్వానికి ఇచ్చిన మాటకు కట్టుబడి, వారి కుటుంబ సభ్యులు ఈ ఈ నిర్ణయం తీసుకున్నారు. సుమారు రూ. 25 లక్షల విలువగల సొంత భూమిని కేశవరం గ్రామ పంచాయతీకి, వాటర్ ట్యాంక్ నిర్మాణం నిమిత్తమై సొంత ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేయించి అప్పగించారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలియజేశారు.

వసతి గృహాల్లో సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థులు, అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించి హాస్టల్స్, పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలని కోరుతూ జిల్లా దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జెసి టి.నిషాంతిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ఎస్‌సి హాస్టల్స్ గోడి (బాలికల, బాలుర), శివకోడు (బాలికలు), ముమ్మడివరం (బాలి కలు), నరేంద్రపురం (బాలుర), ద్రాక్షారామం (బాలుర) గురుకుల పాఠశాలల్లో ఒక్కో పాఠశాలకు 500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. వారికి మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య, ఆహారం అందించి, పరిశుభ్రత మెరుగుపరిచి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. అన్ని పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలన్నారు. ముఖ్యంగా గోడి గ్రామంలో ఉన్న గురుకులాల్లో శాశ్వత ప్రిన్సిపల్, వార్డెన్లను తక్షణం నియమించాలన్నారు. తరచూ వస్తున్న శానిటేషన్ సమస్యలు పరిష్కరించి నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ చేయాలని జెసిని కోరారు. 50 నుంచి 100 మంది వరకు ఉంటున్న ఎస్‌సి వసతి గృహాల్లో సమస్యలు నిత్యకృత్యం అవుతున్నాయని కొంతమంది వార్డెన్ల నిర్లక్ష్యం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒక్కో హాస్టల్ వార్డెన్‌కు రెండు మూడు హాస్టల్స్ ఇన్‌ఛార్జి ఇవ్వడం వలన పర్యవేక్షణ లోపించిందన్నారు. ఆహార మెనూ సక్రమంగా అమలు కావడం లేదని జెసికి వివరించారు. పెండింగ్‌లో ఉన్న నోట్‌బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫార్మ్లు, దుప్పట్లు, పాద రక్షకులు కాస్మెటిక్ చార్జీలు హెయిర్ కటింగ్ చార్జీలు పునరుద్ధరించి విద్యార్థులకు అందించాలని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్న వార్డెన్లు, గురుకుల ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇన్‌ఛార్జి వ్యవస్థను రద్దు చేయాలని, ప్రభుత్వం అందించిన మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చే శారు. కార్యక్రమంలో జిల్లా దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డి.బి.లోక్, కన్వీనర్ జంగా బాబురావు, కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, కో కన్వీనర్ పిడిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

జెసికి వినతిపత్రం అందజేస్తున్న దళిత ఐక్యవేదిక

గోతులమయంగా రహదారి

ఇబ్బందులుపడుతున్న అప్పనపల్లికి వెళ్లే యాత్రికులు, ప్రయాణికులు

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి కరకట్ట దిగువన మూడు లంక గ్రామాలకు వెళ్లే ప్రధాన ఆర్‌అండ్‌బి రహదారి అప్పనపల్లి కాజ్‌వే వద్ద రహదారి అధ్వానంగా మారింది. నాలుగు రోజుల క్రితం వచ్చిన వరదలకు కాజ్ వే సమీపంలో రెండడుగుల లోతు గోతులతో నీరు నిలబడి ఉండటంతో రాకపోకలు సాగించే ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పుణ్యక్షేత్రమైన బాలబాలాజీ స్వామి దర్శనానికి శని, ఆదివారాలలో వేలాది మంది యాత్రికులు ఇదే రహదారిలో ప్రయాణం చేస్తుంటారు. రోడ్డుమీద గుంతల్లో నీరు ఉండటంతో ఎంత లోతులో గోతులు ఉన్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవు తున్నారు. ఇటు ఆర్‌అండ్‌బి అధికారులు కానీ, అటు దేవస్థానం అధికారులు గానీ ప్రయాణికులకు, యాత్రికులకు అసౌకర్యం కలగకుండా గోతుల్లో నిల్వ నీరు మళ్లించే చర్యలు చేపట్టి తాత్కాలికంగా గోతులను పూడ్చాలని స్థానికులు విన్నవిస్తున్నారు. కొద్దిపాటి వర్షం కురిసిన ఈ రహదారిలో గోతులన్నీ మడుగుల్లా మారుతు న్నాయి.ఈ రహదారిలో బాలబాలాజీ దర్శనానికి వచ్చే యాత్రికులు ఏ సమయంలో ఏ ముప్పు సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.

గోతులతో అప్పనపల్లి కాజ్‌వే వద్ద రహదారి దుస్థితి

కాజ్ వే, రహదారుల ఆధునికీకరణలకు రూ.16 కోట్లు

ఈ రహదారిలో కాజ్ వే, రహదారుల ఆధునికీకరణకు రూ.16 కోట్లు మంజూరయ్యాయని వరదల సీజన్ ముగిసిన వెంటనే పనులు చేపడతామని ఇటీవల ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ ప్రకటించారు.

ఘనంగా క్రీడా దినోత్సవం

ముమ్మిడివరం మహిళా కళాశాల్లో క్రీడా పోటీలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక రఘుపతి వెంకట రత్నం నాయుడు మహిళా కళాశాల ఆవరణలో శుక్రవారం క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత హాకీ క్రీడాకారుడు ధ్యానచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్, స్పోర్ట్స్ ప్రతినిధి కాశిన ఫణీదర్ ప్రసంగించారు. అనంతరం క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. **ఉప్పలగుప్తం**: జాతీయ క్రీడా దినోత్సవాన్ని గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జి.కనకదుర్గ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అల్లాడ శరత్ బాబు, కార్య నిర్వాహక కార్యదర్శి పప్పుల శ్రీరామచంద్రమూర్తి, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, పీడీలు గొలకోటి ఫణీంద్ర కుమార్, కామన మధుసూదనరావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వాలీబాల్ పోటీల్లో విజేతలకు అమలాపురం కిమ్స్ ఆసుపత్రి అందించిన మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ వాలా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గుత్తాల సుభాష్ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గొల్లవిల్లిలో విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేత

పెరుగుతున్న వరద ఉధృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతాలైన కోరుమిల్లి, కపిలేశ్వరపురం, తాతపూడి తదితర లంక గ్రామాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పలుచోట్ల లంక పొలాల్లోకి వరదనీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పలు లోతట్టు ప్రాంతాల్లో ఇటుక బట్టీలకు నీరు చేరింది.

పాస్‌పోర్ట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం నిడదవోలు గ్రామానికి చెందిన ప్రత్తి జ్యోతి పాస్‌పోర్ట్ నెం.W 8108929 తీసుకొని నిడదవోలు జిరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయింది. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

ప్రత్తి జ్యోతి
W/o.ప్రత్తి రావు, ఉదయ్ శాంతి అపార్ట్‌మెంట్
అప్పారావు హాస్పటల్ రోడ్, నిడదవోలు,
నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా,
పిన్ కోడ్. 534301,సెల్.9848778637

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా క్లయింటు శ్రీమతి **భాస్కర్ల రోహిణి నాగలక్ష్మి** భర్త సోమేశ్వరరావు, డో.నెం.61-3-7/4 సంజీవనగర్ రాజమండ్రి వారిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది **ది.28-08-2025వ** తేదిన నాక్లయింటు సంజీవనగర్ తన ఇంటినుండి రాజమండ్రి దేవిచౌక్‌కు బైక్‌పై వెళ్ళుచుండగా నాక్లయంటు యొక్క ఒరిజినల్ దస్తావేజు **295/1998, ది.10-02-1998 SRO** కూసుమంచి,ఖమ్మం జిల్లాకు చెందిన 200 చదరపు గజములు ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను. తెలియ పర్చిన వారికి తగిన పారితోషికము ఇవ్వబడును.

కె.వి.వి.ఎస్. ప్రసాద్
అడ్వకేట్, దానవాయిపేట
రాజమండ్రి, సెల్.9848111172

ఇంటర్మీడియెట్ సర్టిఫికేట్ పడిపోయినది

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, అవిడి గ్రామామం, గెద్దంవారిపేట, చెందిన, చిత్రపు పోసు, తండ్రి.శ్రీనివాసరావు, ఇంటర్మీడియెట్ సర్టిఫికేట్ పోయినది. నేను **ది.22-08-2025** న అవిడి నుండి కొత్తపేట బస్సులో వెళుతుండగా ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికేట్ లు కవరుతో మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికిన దొరకలేదు.నా **హాల్ టికెట్ నెం.1903244560** ఎవరికైనా దొరికిన యెడల కింది అడ్రస్కు తెచ్చి ఇవ్వగలరు.

చిత్రపు పోసు
తండ్రి. శ్రీనివాసరావు డో.నెం:1-23, గెద్దంవారిపేట,
అవిడి గ్రామం, కొత్తపేట మండలం, పిన్: 533229
సెల్: 9949526069

మున్సిపల్ కార్యాలయంలో తీర్మానం చేస్తున్న కౌన్సిలర్లు

రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని కౌన్సిల్ తీర్మానం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది. మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఛైర్‌పర్సన్ శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెఎసి ఆధ్వర్యంలో ని నాయకులు కౌన్సిల్ సభ్యులను తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు రామచంద్రపురం నియోజకవర్గం కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని తీర్మానం చేశారు. ఈ మేరకు తీర్మానం కాపీలను ఆర్‌డిఒకు అందజేస్తామని ఛైర్‌పర్సన్ శ్రీదేవి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు మాగాపు అమ్మిరాజు, సిద్ధు, అంబటి కృష్ణ, రాము, తదితరులు పాల్గొన్నారు.

పేదల సొమ్ముతో ఉడాయించిన కాంట్రాక్టర్లను పిలిపించాలని డిమాండ్

పేదలకు గృహాలు నిర్మిస్తామని ప్రభుత్వ సొమ్ము కాకుండా రూ 5 లక్షలు చొప్పున వసూలు చేసి ఉదాయించిన కాంట్రాక్టర్లను పిలిపించాలని హౌసింగ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పేదలకు న్యాయం చేయాలని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఛైర్పర్సన్ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. పలు అంశాలు పై ఆమోదం తెలిపిన సమావేశంలో సభ్యులు పట్టణంలోనూ, రూరల్ లోను హౌసింగ్ నిర్మాణాలు చేపడతామని పలువురు కాంట్రాక్టర్లు అధికారులు పేదల వద్ద నుంచి రూ.అయిదు లక్షలు చొప్పున వసూలు చేశారని నేటికీ నిర్మాణాలు పూర్తి చేయలేదని దీనిపై వెంటనే హౌసింగ్ అధికారులతోనూ, కాంట్రాక్టర్ తోనూ సమావేశం ఏర్పాటు చేసి ఆగిపోయిన ఇళ్లను పూర్తి చేయాలన్నారు. లేదంటే పేదలకు సొమ్ములు తిరిగి ఇవ్వాలని సభ్యుల డిమాండ్ చేశారు. ఈ విషయమై నెల రోజుల్లో హౌసింగ్ అధికారులతో కాంట్రాక్టర్ తోనూ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతామని పేదలకు న్యాయం చేస్తామని ఛైర్పర్సన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ రాజు, విప్ వాద్రేవు సాయి ప్రసాద్, వైస్‌ఛైర్మన్ కొలమూరు శివాజీ, చింతపల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటపతిరాజు పుట్టినరోజు

ప్రజాశక్తి -ఐ.పోలవరం

మండలంలో కేశనకుర్రు వైసిపి కార్యాలయం వద్ద శుక్రవారం మండల వైసిపి అధ్యక్షులు పిన్నమరాజు వెంకట పతిరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, పితాని బాలకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రేవు అప్పారావు, పలువురు ఆయనను దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, వైస్ ఎంపిపి పిన్నమరాజు బాబ్జి రాజు, కోరుకొండ సత్యనారాయణ, ఇందుకూరు రంగరాజు,కాశి పరివాజ్ కుమార్, మోకా రవి కుమార్, మెండా వెంకన్న, ముని కుమారి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - మండపేట

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని టౌన్ సిఐ డి.సురేష్ తెలిపారు. శుక్రవారం వాత్సా ఫంక్షన్ హల్‌లో విద్యార్థులతో నిర్వహించిన డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహి ంచారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ రాజు

సిసి రోడ్ల నిర్మాణం వేగవంతం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల మధ్య మార్గాలకు అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణ పనులు వేగవంతమయ్యాయని ఎంపిడిఒ ఎ.రాజు తెలిపారు. శుక్రవారం కార్యా లయాల మధ్య జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాలను టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబుతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో రామచంద్ర పురం జిల్లా సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్, మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, మోదుకూరు సొసైటీ ఛైర్‌పర్సన్ ఈదల వీర్రాజు చౌదరి, కూటమి నేతలు మానేపల్లి శ్రీను, సర్పంచ్ లంక వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు సన్మానం

79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ నుంచి ఉత్తమ సేవ అవార్డు పొందిన ఎంపిడిఒ ఎ.రాజును మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పలువురు ప్రముఖులు అభినందించి, సన్మానించారు. కార్యక్ర మంలో ఆలమూరు డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, టిడిపి మండల అధ్యక్షు డు ఈదల సత్తిబాబు, నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ADMISSION OPEN 2025-26
P.B. B.Sc (నర్సింగ్)
B.Sc (నర్సింగ్)
M.Sc (నర్సింగ్)
హరిత కాలేజ్ ఆఫ్ నర్సింగ్
యానాం రోడ్, చొల్లంగి
ఫోన్ నెంబర్లు: 98485 28954, 94418 11442

HARITHA
SCHOOL OF NURSING
(Recognised by Indian Nursing Council)
and AP Nursing Council)
2-112, Chollangi, Yanam Road,
KAKINADA - 533 461
East Godavari Dist., AP
ADMISSIONS ARE OPEN
For 3 years General Nursing
and Midwifery Course
for the Academic Year 2025-26
91333 22092, 94418 11442

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.23/2024 O.S.No.262/2018
Between:
1. చందా రవీంద్రనాథ్
2. మందా సుందరయ్య
...డి.హెచ్.ఆర్./వాదులు
V/s
మన్నే వెంకటరావు ...జె.డి.ఆర్./ప్రతివాది
టు:
మన్నే వెంకటరావు, తండ్రి: అచ్యుతరామయ్య, డి.నెం.3-147, రాజేశ్వరి కాన్వెంట్ దగ్గర, చాగల్లు, చాగల్లు మండలము, తూ.గో.జిల్లా, ప్రస్తుత చిరునామా: ప్లాటు నెం.301, 3వ అంతస్తు, కుసుమ ఎన్ క్లేవ్, ఆర్.ఆర్.టౌన్ షిప్, కొత్త డి.ఎస్.పి. ఆఫీసు దగ్గర, కొవ్వూరు-534350, తూ.గో.జిల్లా.
పై నెంబరు ఇ.పి. లో జె.డి.ఆర్.అయ్యి ఉన్నారు. దావాలో ప్రతివాది అయ్యి ఉన్నారు. జె.డి.ఆర్. అయిన మీకు ఎన్ని సార్లు ఆర్డరు 21 రూలు 64 టు 66 సేల్ నోటీసులు కోర్టు ద్వారా మరియు రిజిష్టర్డు పోస్టుద్వారా పంపించుచున్ననూ మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనకొండా avoid చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారము సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా శ్రీ కోర్టువారు ఎదుట ది. **01-09-2025** వ తేదీన ఉదయం గం.10-30 ని॥లకు మీరు స్వయంగా గాని మీ తరుపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు
గంధం నరసింహారావు B.A, B.L.,
వి.(జి).బంగారు లక్ష్మి,
న్యాయవాదులు, కొవ్వూరు, తూ.గో.జిల్లా
సెల్: 94403 82780
స్థలం: కొవ్వూరు, తేది: 28-08-2025

IN THE COURT OF THE 3rd ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
I.A. No.132/2025 in A.S.No.1/2021
Between:
Kesavarapu Venkateswara Rao ...Petitioner/Appellant
and
Allu Veera Venkata Srinivasarao (died) and others ...Respondents/Respondents
To: Respondents:
R2: Allu Venkata Lakshmi, W/o. Veera Venkata Srinivasarao, Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.
R3: Allu V.V. Dharma Teja, S/o. Veera Venkata Srinivasarao, Employe Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.
R4: Allu Satya Durga Prasad, S/o. Veera Venkata Srinivasarao, Employe Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.
పై నెంబరు అప్పీలు పిటిషన్ I.A. No.132/2025లో 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు మీ హాజరు నిమిత్తం **10-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
M.జవహర్ ఆలీ, అడ్వకేట్
డో.నెం.25-6-11, గంజాంవారి వీధి,
కాకినాడ, సెల్: 9848307906

IN THE COURT OF THE 3rd ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
I.A. No.131/2025 in A.S.No.1/2021
Between:
Kesavarapu Venkateswara Rao ...Petitioner/Appellant
and
Allu Veera Venkata Srinivasarao (died) and others ...Respondents/Respondents
To: Respondents:
R2: Allu Venkata Lakshmi, W/o. Veera Venkata Srinivasarao, Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.
R3: Allu V.V. Dharma Teja, S/o. Veera Venkata Srinivasarao, Employe Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.
R4: Allu Satya Durga Prasad, S/o. Veera Venkata Srinivasarao, Employe Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.
పై నెంబరు అప్పీలు పిటిషన్ I.A. No.131/2025లో 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు మీ హాజరు నిమిత్తం **10-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
M.జవహర్ ఆలీ, అడ్వకేట్
డో.నెం.25-6-11, గంజాంవారి వీధి,
కాకినాడ, సెల్: 9848307906

మహారాజశ్రీ అమలాపురం సివిలు జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.522/2024 , I.A.No.523/2024
I.A.No.524/2024 , I.P.No.10/2023
Between:-
జొన్నగంటి ముత్యాలరావు, 66స॥లు, S/o.ఆది నారాయణ మూర్తి, ఉప్పలగుప్తం, ఉప్పలగుప్తం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
...పిటిషనరు/పిటిషనరు
And
1. పేరిచర్ల సూర్యనారాయణరాజు(డైడ్) and others ...రెస్పాండెంట్లు
To.
R3:- పేరిచర్ల సత్యవతి, 57సం॥లు, W/o.(లేటు) సూర్యనారాయణరాజు, House Wife, D.No.13-120, గాదిరాజు మెరక, కేశనకుర్రుపాలెం, ఐ.పోలవరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
R4:- పేరిచర్ల నితిన్ శ్రీరామ కృష్ణంరాజు, 26సం॥లు, S/o.(లేటు) సూర్యనారాయణరాజు,-do-
R5:- నేదునూరి బిందు, 48సం॥లు, W/o.(లేటు) వెంకటరాజు,House Wife,-do-
R6:- సయ్యపరాజు దీప్య, 45సం॥లు, W/o.వివేక్, House Wife,-do-
పై నెంబరు కేసులో పిటిషనరు దాఖలు చేసిన పిటిషన్లుపై నోటీసులు మీలో **R3,R4,R5,R6** రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ అమలు కానందున ఈ పబ్లికేషను ద్వారా తెలుపునది ఏమనగా వాయిదా రోజున అనగా **ది.04-09-2025** తేదీ ఉదయం **10.30గం॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పైన తెల్పిన కోర్టు వారి యెదుట హాజరై ఆక్షేపణలు వున్నచో తెల్పుకోవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
నల్లా రవిప్రసాద్
అమలాపురం అడ్వకేట్,అమలాపురం
ది.28-08-2025 సెల్.986678976

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి గ్రామంలో అనుస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నపూర్ణ శేఖర్, జె.రవిశేఖర్, సతీష్ సమకూర్చిన పలకలు, పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు సంస్థ నిర్వాహకులు ఫిజియోథెరపిస్టులు డాక్టర్ మోహిత్, సీత అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని రామలక్ష్మి, శ్యాం కుమార్, స్వాతి, సుధాకర్, సూరిబాబు, పాఠ శాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాతారావుకు 'భీమ్ రత్న' అవార్డు ప్రదానం

ప్రజాశక్తి - మామిడికుదురు

అంబేద్కరీయులు సామాజిక వివాహాల సంధానకర్త నగరం వాసి జాలెం తాతారావుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత చైతన్య వేదిక ప్రతిష్టాత్మకమైన భీమ్ రత్న అవార్డును ప్రదానం చేసింది. నగరం లో శుక్రవారం మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు అధ్యక్షతన జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ 500 లకు పైగా సామాజిక వివాహాలు చేసి, బివి.రమణయ్య ఉద్యమ బాటలో ముందుకు సాగిన తాతారావు నేటి సమాజానికి ఆదర్శప్రాయుడన్నారు. దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకష్ణ, రాజోలు వైస్ ఎంపిపి పొలుమూరి శ్యాంబాబు లు అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉప్పే జగదీష్, నాయకులు జాలెం సుబ్బారావు, ఉమాపార్వతీ దంపతులు, జాలెం రాంబాబు, జాలెం భీమారావు, జాలెం సుస్మా, సర్పంచ్ లు జాలెం రమణకుమారి, గెడ్డం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


ప్రదానం చేస్తున్న ప్రముఖులు

PUBLIC NOTICE

మా క్లయింట్ M/s. శ్రీ రామదాసు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్. కాకినాడ తరపున మేనేజింగ్ డైరెక్టరు వారి సంజాయిషీపై తెలియజేయునది. ఈ క్రింది ఉదహరించిన వాహన యజమానులకు మరియు వాహన రుణదాతలకు (Financiers) తెలియజేయడమైనది ఏమనగా, ఈ క్రింది పట్టికలో ఉదహరించిన వాహన యజమానులు మరియు వాహన రుణదాతలు (Financiers), వారి యొక్క వాహనములకు మరమ్మత్తులకు చార్జీలు మరియు పార్కింగ్ చార్జీలు చెల్లించకుండా మా క్లయింట్ వద్ద నుండి వాహనములను తీసుకొని వెళ్ళకుండా ఉన్నందున సదరు ఖర్చులను చెల్లించి వాహనములను తీసుకొని వెళ్ళమని మా క్లయింటు రిజిస్ట్రీ నోటీసు ద్వారా తెలియజేసినను ఇంతవరకు సదరు చార్జీలును చెల్లించకుండా వాహనములను డెలివరీ తీసుకొనియుండలేదు.

వివరములు

S. No.	Vehicle No.	Vehicle No.	Model	Chassis No.	Vehicle Entrusted Date	Vehicle Ready for Delivery	Repair Amount	No. of Days	Parking Amount	Total due amount	Workshop Location	Financier & City
1.	**K.Subrahmanyam,** S/o. Lakshmana Swamy, Door.no:11-3-92, Radhala Peta, Pithapuram, Kakinada District.	AP05TD2457	LPT1613	MAT373023E1N21005	17.08.2024	31.08.2024	47,614/-	370	1,85,000/-	2,32,614/-	SRMT Peddapuram	Self
2.	**M/s Ganesh Mani Kumar Earth Movers,** Rep. by Tekumudi Srinivas, D.No.1-4, Buttaipeta, Venturu Sivaru, Rayavaram Mandal Dr.B.R.Ambedkar Konaseema Dist.	AP39UX5599	PRIMA 3530	MAT14302R3A01233	31.03.2024 (Date of purchase of the Vehicle)	31.03.2024	Balance vehicle price and T.R. charges to be paid 5,13,120/-	509	2,54,500/-	7,67,620/-	SRMT Ramachandrapuram	M/s. Tata Motors Finance Ltd
3.	**K. Siva Ganesh Prasad,** S/o. Satyam, Yerramattipuram, Rayavaram Mandal, East Godavari District-533261	AP16TQ1158	PRIMA 3125	MAT743051J3E15907	04.05.2023	30.11.2023	3,45,383/-	841	4,20,500/-	7,65,883/-	SRMT Ramachandrapuram	M/s Hinduja Leyland Finance Ltd

కావున పైన ఉదహరించిన వాహన యజమానులు మరియు వాహన రుణదాతలు ఈ నోటీసు ప్రచురణ అయిన పదిరోజులలో సదరు మరమ్మత్తు చార్జీలు మరియు పార్కింగ్ జార్జీలు చెల్లించి సదరు వాహనములను తీసుకొని వెళ్ళవలసినదిగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. లేనియెడల సదరు వాహనములను తుక్కుక్రింద అనగా Scrap అమ్మివేసి మా క్లయింటుకి చెల్లించవలసిన ఖర్చుల నిమిత్తం జమ కట్టుకొందురనియు మరియు మిగులు సొమ్ముకు వాహన యజమానులపై దావా వేసి కోర్టు ద్వారా ఖర్చులతో రాబట్టుకొనబడునని ఈ నోటీసు మూలంగా తెలియజేయడమైనది.

M.A.S.SUBRAHMANYAM BABU, LL.M., ADVOCATE
Flat No.F4, S.N.Enclave, Opp. Zilla Parishad Function Hall, Seshasai Street, Ramaraopet, Kakinada - 533 004, Cell: 9701843544
కాకినాడ
ది.29-08-2025